అదనపు కలెక్టర్లను కలిసిన ఎమ్మెల్యే

అదనపు కలెక్టర్లు బీఎస్ లత, దివాకరకు పుష్పగుచ్ఛాలు అందిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల, డిసెంబర్ 7: జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు బీఎస్ లత, దివాకరను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశా రు. పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అంశాలపై చర్చించారు.

ఎమ్మెల్యేను కలిసిన ట్రస్మా సభ్యులు

జగిత్యాల, డిసెంబర్ 7: జిల్లా కేంద్రంలో ఎ మ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను ట్రస్మా కార్యవర్గ సభ్యులు గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యేగా రెండోసారి గెలుపొందడంపై శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షుడు యాద రామకృష్ణ, కార్యదర్శి అనుమల్ల శ్యామ్, ట్రెజరర్ జీవన్ రెడ్డి, కరస్పాండెంట్లు క్యాతం గంగారెడ్డి, కందికైలాసం, రాజేందర్, మనోహర్ రెడ్డి, విద్యాసాగర్ రావు, ఎండీ ఇజాజ్ పాల్గొన్నారు.

రాయికల్‌లో దవాఖాన ప్రారంభం

రాయికల్, డిసెంబర్ 7: పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసత్య దవాఖానను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను వైద్యులు పూలమాల, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వైద్యులు ఉదయ్ కుమార్, శిల్ప, మున్సిపల్ చైర్మన్ మోర హన్మాం డ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాణి-సాయికుమార్, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జగిత్యాల, డిసెంబర్ 7: జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు సమిండ్ల శ్రీనివాస్ మామ, కౌన్సిలర్ వాణి తండ్రి మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రాధిక దంపతులు పరామర్శించారు. 33వ వార్డుకు చెందిన వొల్లెం మధుసూదన్, 30వ వార్డుకు చెందిన అయాన్, జావిద్ ఇటీవల మృతిచెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, పట్టణ ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, వొల్లెం మల్లేశం, కత్రోజు గిరితోపాటు పలువురు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

ఏకగ్రీవంగా టీఆర్‌టీయూ జిల్లా కార్యవర్గం

తుంగూరి రమేశ్, గుర్రం శ్రీనివాస్

జగిత్యాల రూరల్, డిసెంబర్ 7: తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా శాఖ అధ్యక్షుడిగా తుంగూరి సురేశ్, ప్రధాన కార్యదర్శిగా గుర్రం శ్రీనివాస్‌తో పాటు 20 మందిని రాష్ట్ర కౌన్సిలర్లుగా, 20 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ముఖ్య అతిథి, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం రమేశ్, ఎన్నికల అధికారిగా నిజామాబాద్ జిల్లా బాధ్యుడు చౌడారపు రాంప్రసాద్ వ్యవహరించారు. కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల రూరల్, డిసెంబర్ 7: రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఏటా అందించే రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో ఉత్తమ ఉద్యోగి, ఉత్తమ స్వయం ఉద్యోగి, ఉత్తమ వ్యక్తిగత సామాజిక కార్యకర్త, ఉత్తమ క్రీడాకారుడు, సంస్థ ఎన్‌జీవో విభాగాల్లో అవార్డులు అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు అవార్డుల కోసం ఈనెల 10వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆలయానికి విరాళం అందజేత

విరాళం అందజేస్తున్న నాంపెల్లి కృష్ణ దంపతులు

కోడిమ్యాల, డిసెంబర్ 7: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి గురువారం గ్రామానికి చెందిన నాంపెల్లి కృష్ణ-లింగేశ్వరి దంపతులు రూ.25116 ఆలయ పూజారి నాగరాజు రమేశ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి విరాళాన్ని అందజేసిన దంపతులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసి, నిర్మాణానికి భక్తులు, దాతలు ముందుకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, డిసెంబర్ 7: 33/11 కేవీ కొండగట్టు సబ్‌స్టేషన్ పరిధిలో మెయింటెనెన్స్ పనులు చేపడుతున్న నేపథ్యంలో కొండగట్టు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రామన్నపేట ట్రాన్స్‌కో ఏఈఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కొండగట్టు, సర్వాపూర్, బల్వంతాపూర్ గ్రామాల్లోని వ్యవసాయ, గృహ, వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ తిరుపతి

సారంగాపూర్, డిసెంబర్ 7: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలు, ట్రాఫిక్ రూల్స్ తదితర అంశాలపై గురువారం ఎస్ఐ తిరుపతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రవీందర్ రెడ్డి, సేఫేదార్ అలీ, ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

సెల్ టవర్ నిర్మాణం ఆపాలని వినతి

కోరుట్ల, డిసెంబర్ 7: పట్టణంలోని అయిలాపూర్ రోడ్డులో గల బ్రహ్మంగారి ఆలయ ఆవరణలో సెల్ టవర్ నిర్మాణ పనులు ఆపేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు గురువారం ఆర్డీవో కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. సెల్ టవర్ నిర్మాణంతో రేడియేషన్ కిరణాలు వెలువడి చుట్టు పక్కల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మాణాన్ని తక్షణమే నిలుపుదల చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ విరాట్‌నగర్, అయిలాపూర్ రోడ్డు కాలనీ వాసులు ఉన్నారు.

విద్యార్థికి రక్త పరీక్ష చేస్తున్న వైద్య సిబ్బంది

గోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్త పరీక్షలు

రాయికల్, డిసెంబర్ 7: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గోపా(గౌడ ఆఫీషియల్స్, ప్రొఫెషనల్స్) రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. గోపా అధ్యక్షుడు బత్తిని నిరంజన్ మాట్లాడుతూ, రక్తదానం గొప్పదని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీపతి రాఘవులు, గోపా జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నం రమేశ్, గోపా మండలాధ్యక్షుడు బత్తిని నిరంజన్, ఉపాధ్యక్షుడు కైరం రమణ, ట్రెజరర్ గుగ్గిళ్ల రాము, సభ్యులు మూసారపు శ్రీధర్, మూసారపు, సంతో ష్, ఉపాధ్యాయులు రవీందర్, మల్లేశం, గంగాజమున, శ్రావణ్, శ్రీలత, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆపన్నహస్తం

హన్మయ్య కుటుంబానికి నిత్యావసరాలు అందిస్తున్న సేవా సమితి సభ్యులు

జగిత్యాల/మల్యాల, డిసెంబర్ 7: కిడ్నీలు చెడిపోయి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మల్యాల మండలం తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన దూల హన్మయ్య కు శ్రీ సత్యసాయి సేవా సమితి చేయూతనందించింది. హన్మయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో సేవా సమితి సభ్యుడు పాలకుర్తి లక్ష్మణ్ జగిత్యాల శాఖకు విషయాన్ని వివరించారు. శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో రూ.16,500 వేలతో పాటు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఇంటికి అవసరమైన టార్పాలిన్ కవర్లు, బ్లాంకెట్లు, చెద్దర్లు అందించారు. కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, కోటగిరి మహేందర్, అనంతుల అశోక్, పాలకుర్తి లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో
సేవలు అభినందనీయం

■ ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ■ అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాల అందజేత

పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందించిన ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

జగిత్యాల, డిసెంబర్ 7: అసెంబ్లీ ఎన్నికలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడంలో పోలీస్ అధికారులు, సిబ్బంది సేవలు అభినందనీయమని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ కొనియాడారు. ఈ మేరకు బీఎస్ఎఫ్ అధికారులు, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, ఎలాంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకర్ రావు, భీమ్‌రావు పాల్గొన్నారు.

భూషణరావుపేటలో సంఘం సభ్యులకు ప్రొసీడింగ్ పత్రం అందజేస్తున్న లోక బాపురెడ్డి

ప్రొసీడింగ్ పత్రం అందజేత

కథలాపూర్, డిసెంబర్ 7: భూషణరావుపేట గ్రామానికి చెందిన అంబేద్కర్ మాదిగ సంఘం భవనం కోసం రూ. 3 లక్షల ప్రొసీడింగ్ పత్రాన్ని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి గురువారం సంఘం సభ్యులకు అందించారు. సంఘం సభ్యుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేశ్‌బాబు, బీఆర్ఎస్ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయించారన్నారు. నిధులు మంజూరు చేసిన వారికి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు బద్దం మహేందర్‌రెడ్డి, ముస్కు శ్రీనివాస్, రాజు, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

గన్‌మెన్లను వెనక్కి పంపిన బాపురెడ్డి

కథలాపూర్, డిసెంబర్ 7: మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ప్రభుత్వం తనకు కేటాయించిన గన్‌మెన్లను పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు పంపిస్తూ జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌కు గురువారం లేఖ రాశారు. వ్యక్తి గత కారణాలతో తనకు కేటాయించిన గన్‌మెన్లు రాకేశ్, చంటినాయక్‌ను తిరిగి పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు పంపించినట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు.